# 66- ఉత్తమమైన దానం

عن أبي هريرة ﷺ قال: قال الرسول ﷺ: **((خير الصدقة ما كان على ظهر غِنًى، وابدأ بمن تعول))**

ప్రవక్త ﷺ ప్రబోధించారని, అబూ హురైర ﷺ ఉల్లేఖించారుః "**ఉత్తమమైన దానం ఏదంటే, అది చేసిన తర్వాత కూడా సంపన్నత మిగలాలి. మరియు ముందుగా నీ పోషణలో ఉన్న వారితో ప్రారంభించుము**". (బుఖారి).

عن ابي هريرة ﷺ قال: جاء رجل إلى رسول الله ﷺ فقال: يا رسول الله أيّ الصدقة أعظم أجرا؟ قال: **((أن تصدّقَ وأنت صحيح شحيح تخشى الفقر وتأمل الغنى، ولا تُمْهِل حتى إذا بلغَتِ الْحُلْقومَ قلتَ: لفلان كذا ولفلان كذا، وقد كان لفلان))**

అబూ హురైర రజియల్లాహు అన్హు  కథనం ఇలా ఉందిః ఒక వ్యక్తి ప్రవక్త ﷺ సన్నిధికి వచ్చి, ప్రవక్తా! ఎవరి దానధర్మాల పుణ్యఫలం అందరికంటే అధికంగా ఉంటుంది? అని అడిగాడు. దానికి ప్రవక్త ﷺ ఇలా సమాధానమిచ్చారుః "**నీవు ఆరోగ్యంగా ఉండి, అత్యధికంగా ధనాశ కలిగి ఉన్న రోజుల్లో (ఖర్చు చేస్తే), పేదవాణ్ణయిపోతానన్న భయంతో పాటు ధనికుడయిపోవాలన్న కోరిక కలిగి ఉన్నప్పటికీ చేసే దానం అత్యంత ఉత్తమమైనది. కనుక దానం చేయడంలో నీవు అంత్యకాలం దాపురించేదాకా వేచి ఉండకు. ప్రాణం కంఠంలో వచ్చి కొన ఊపిరితో కొట్టుకునే స్థితి వచ్చినప్పుడు నేను ఫలానా వ్యక్తికి అంతిస్తాను, ఫలానా మనిషికి ఇంతిస్తాను అని చెబితే ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇప్పుడది ఫలానా, ఫలానా వారిదయిపోయినట్లే (నీవిచ్చేదేమి లేదు)**". (బుఖారి, ముస్లిం).

عن سلمان بن عامر ﷺ قال: قال رسول الله ﷺ: **((الصدقة على المسكين صدقة، وهي على ذي الرحم ثنتان صدقة وصلة))**

ప్రవక్త ﷺ ఉపదేశించారని, సల్మాన్ బిన్ ఆమిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"నిరుపేదకు దానం ఇచ్చుట ఒక దానం (పుణ్య ఫలం అయితే, నిరుపేద) బంధువుకు ఇస్తే ఒకటి దానం చేసిన పుణ్యఫలమైతే మరొకటి బంధుప్రేమకు సంబంధించిన పుణ్యఫలం లభించును".** (అహ్మద్).

## విశేషాలుః

1- నిరుపేద బంధువులకు దానం చేయడం, ఇతరులకు చేయడం కంటే శ్రేష్ఠం.

2- ఆరోగ్యంగా ఉండి, దీర్ఘ వయస్సు పొందే ఆశతో, పేదవాణ్ణయి-పోతానన్న భయంతో కూడి చేసిన దానం చాల శ్రేష్ఠమైనది.